https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం



పేజీలు : 12 | శుక్రవారం సెప్టెంబర్ 22-2023 | https://vijayamdaily.com




# ఖమ్మం నగరాన్ని మోడల్ నగరంగా తీర్చిదిద్దాం..

**పలు అభివృద్ధి పనులకు మంత్రి శంఖుస్థాపన చేసిన మంత్రి**

ఖమ్మం సెప్టెంబరు,21(విజయం న్యూస్): ఖమ్మం నగరాన్ని గడిచిన 9 ఎండ్లలో ఊహలకందని విధంగా అభివృద్ధిని చేసి మోడల్ నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. గురువారం ఖమ్మం నగరంలో రూ.2.95 కోట్లతో నిర్మించనున్న పలు అభివృద్ధి

6లో..

# పాలేరుకు పొంగులేటి




- కొత్తగూడెం టిక్కెట్ ఆశించిన మాజీ ఎంపీ..?
- సర్వేలో పాలేరు వైపు ప్రజలు మొగ్గు
- ప్రజల్లో ఉంటారని తెల్చిన నియోజకవర్గ ఓటర్లు
- పాలేరులో పొంగులేటి 68శాతం ఫలితం రావడంతో అధిష్టాన నిర్ణయం
- ప్రయత్నాల్లో నిమగ్నమైన పొంగులేటి వర్గం



మూడు నియోజకవర్గాలపై గురి పెట్టారు.. మూడింటిలో దరఖాస్తులు చేశారు.. ఎక్కడ ఇచ్చిన గెలుపు తథ్యమన్నట్లు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.. కానీ ఓటర్ల మాత్రం ఆయన్ను పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తేనే బాగుంటుందని..గెలుపు తథ్యమని భావిస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా చేయించిన సర్వే రిపోర్టులో ఇదే చెబుతోంది.. మూడు జనరల్ స్థానాలపై పార్టీ సర్వే చేయించగా, పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి పోటీ చేస్తే మంచిదనే భావనతో ఉన్నట్లు తెలుస్తోంది.. పాలేరులో మెజారిటీ ఓటింగ్ వచ్చినట్లుగా తేలింది. దీంతో కాంగ్రెస్ అధిష్టానం సీట్ల మార్పిడిని షూరు చేసింది..

7లో..

# మహిళల కోసం నా సీటు.. త్యాగం చేస్తా..!

- ఖమ్మం స్థానం రిజర్వ్ అయితే, నా ఇంట్లో నుండి ఎవరు పోటీలో ఉండరు
- సంచలన ప్రకటన చేసిన మంత్రి పువ్వాడ
- ఎవడికి కావాలి మీ గ్యారెంటీ కార్డు.. ఇన్నాళ్లు ఏమైంది మీ గ్యారెంటీ.
- కాంగ్రేసోళ్లకు గ్యారంటీ ఉందా..?
- ప్రశ్నించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- గ్రామాల్లోని డొంక రోడ్లను విస్తరించి మట్టి రోడ్లు వేసింది బీఆర్ఎస్
- తండాలను పంచాయతీలను చేసింది సీఎం కేసీఆర్
- పంచాయతీలను అభివృద్ధి చేసింది మేమే
- రఘునాథపాలెం మండలంలో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేసిన మంత్రి

6లో..



(ఖమ్మం ప్రతినిధి, రఘునాథపాలెం-విజయం న్యూస్)
మహిళా బిల్లు వచ్చింది.. రాబోయే ఎన్నికల్లో ఖమ్మం సీటు త్యాగం చేసేందుకు నేను సిద్దం.. మహిళా రిజర్వేషన్ వస్తే మా కుటుంబ సభ్యులేవ్వరు పోటీ చేయరు.. బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే మహిళకు టిక్కెట్ ఇస్తాం.. బీఆర్ఎస్ అంటేనే మహిళలకు ప్రాధాన్యత కల్పించే పార్టీ అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంచలన ప్రకటన చేశారు.

# స్టూడెంట్ నెంబర్ 1

**విద్యార్థిగా మారిన కలెక్టర్**

**నేలపై కుర్చోని విద్యార్థులతో కలిసి భోజనం చేసిన వి.పి.గౌతమ్**

**కస్తూరిభాగాంధీ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్**





2లో..

ఎర్రుపాలెం/ఖమ్మం సెప్టెంబరు,21(విజయం న్యూస్): విద్యార్థిమారారు.. చిన్నారులతో కలిసికుర్చున్నారు.. పాఠాలు విన్నారు.. మధ్యాహ్న భోజనం బెల్లుకు విద్యార్థులతో కలిసి బయటకు వచ్చారు.. విద్యార్థులతో నేలపై కుర్చున్నారు.. విద్యార్థులు తినే మధ్యాహ్న భోజనం తిన్నారు.. తినే సమయంలో విద్యార్థులతో ముచ్చట్లుపెట్టారు.. విద్యార్థుల పరిస్థితి..ఉపాధ్యాయుల పరిస్థితి.. పాఠశాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# నామ అంటే భరోసా..!

- పండుగ వాతావరణంలో చెక్కుల పంపిణీ
- నామ చొరవతో పేదలకు సాయం
- మూడోసారి కేసీఆర్ నే సీఎం
- రానున్న ఎన్నికల నుంచే మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలి
- ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో 31 మందికి మంజూరైన రూ.14,45,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నల్లమల వెంకటేశ్వరరావు



**ఖమ్మం, సెప్టెంబర్ 21(విజయంన్యూస్):** ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ , చేయూత వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున సాయం అందుతుందని రైతు బంధు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎంపీ నామ కృషితో 31 మందికి మంజూరైన రూ. 14,45,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం నల్లమల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నల్లమల మాట్లాడుతూ నామ అంటే ఒక భరోసా అన్నారు. పేదలకు అవకాశం ఉన్నంత వరకు సాయం అందించడమే నామ లక్ష్యమన్నారు. ప్రతి వారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పండుగ వాతావరణం లో సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ సాయం అందరికీ అందేది కాదని, ఎవరికో ఒకరిద్దరికీ ఫైరవీతో అందేదని, కానీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం లో దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికీ ఈ పథకం కింద పార్టీలక్షతీతంగా సాయం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో పథకం రూపంలో లబ్ది చేకూరుతుందని అన్నారు. చేసిన మేలు మర్చిపోకుండా రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి, మూడోసారి కేసీఆర్ ను సీఎంగా చేసుకోవాలని పేర్కొన్నారు. మళ్లీ కేసీఆర్ సీఎం అయితేనే మిగిలిపోయిన అభివృద్ధి పనులను చేసుకోగలుగుతామని అన్నారు. అభివృద్ధిలో తెలంగాణా దేశంలోనే నెంబర్ వన్ గా దూసుకు పోతుందన్నారు. ప్రజల కోసం పని చేసే బీఆర్ఎస్ పార్టీకి పట్టం గట్టి, మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని అన్నారు. చారిత్రాత్మకమైన మహిళా బిల్లును స్వాగతిస్తూ రానున్న ఎన్నికల నుంచే మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని నల్లమల వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య , ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం ఎంపీటీసీ నాయకులు మాధవి కిరణ్, యాదవ సంఘం నాయకులు ధనియాకుల వీరాస్వామి, పాపారావు, సామాజిక వేత్త శేషయ్య, నాయకులు గోడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, గాంధీనగర్ సర్పంచ్ లలిత దేవి డేవిడ్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీకి సౌండ్ సిస్టమ్ వితరణ చేసిన ఎంపీటీసీ

### వినాయకుడికి పూజలు చేసిన అనంతరం సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యు

**(కూసుమంచి-విజయంన్యూస్)**



కూసుమంచి మండలంలోని ఈశ్వరమాదరం గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారికి ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య ఆశీస్సులతో పెరికసింగారం ఎంపీటీసీ మోదుగు వీరభద్రం సౌండ్ సిస్టమ్ ను వితరణ చేశారు. ఈ మేరకు గురువారం వినాయకుడి విగ్రహ వద్ద ఎంపీటీసీ ప్రత్యేకంగా పూజలు చేశారు. దీంతో ఉత్సవ కమిటీ సభ్యులు ఎంపీటీసీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకటవీరయ్యలు మరోసారి విజయం సాధించే విధంగా వినాయకుడు దీవించాలని కోరుకోన్నాని, వారి ఆశీర్వదంతోనే భక్తులకు సౌండ్ సిస్టమ్ ను వితరణగా ఇవ్వడం జరిగిందన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ అనైతికం

### అక్రమంగా అరెస్ట్ చేసిన చంద్రబాబు ను విడుదల చేయాలి

### తెలుగుదేశం ఆఫీస్ వద్ద ఆటో డ్రైవర్ల దీక్షకు నల్లమల వెంకటేశ్వరరావు మద్దతు - సంఘీభావం




**ఖమ్మం, సెప్టెంబర్ 21(విజయం న్యూస్):** ఎలాంటి ఆధారం లేకుండా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం అక్రమం, అనైతికమని జిల్లా రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు ఖండించారు. చంద్రబాబు అరెస్ట్ ను ఖండిస్తూ ఖమ్మంలోని పార్టీ కార్యాలయం వద్ద గురువారం రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఆటో డ్రైవర్ల శిబిరం వద్దకు నల్లమల వెళ్లి, మద్దతు, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ వచ్చిన ఆరోపణలపై ముందస్తు విచారణ చేయకుండా, ఎఫ్ఐ ఆర్‌లో పేరు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని అన్నారు. అరెస్టు లో రాజకీయ దురుద్దేశం దాగి ఉందని, వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని నల్లమల ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డిని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, చేశారు.జిల్లా యాదవ్ సంఘం నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్ నెంబర్ 1





విద్యార్థులు కలెక్టర్ అడిగి ప్రశ్నలకు సమాధానమిచ్చారు. దీంతో విద్యార్థులను అభినందించారు. అయితే విద్యార్థులతో నేలపై కుర్చోని విద్యార్థులు చేసే మధ్యాహ్న భోజనం చేయడం, ముచ్చట్లు పెట్టడంతో చిన్నారులు మస్తు ఖుషి అయ్యారు ఇంతకు ఎవరనేగా మీ ప్రశ్నంతా..? నిజమే ఆయన ఖమ్మం కలెక్టర్ వి.పి.గౌతమ్. ఎర్రుపాలెం కస్తూరిబా గాంధీ విద్యాలయంను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలను తెలుసుకొన్నారు. అదనపు భవనంను వినియోగించాలని, విద్యుత్ సరఫరాను మెరుగుపర్చాలని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదనపు టాయిలెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు మెను ప్రకారం పాలు, పెరుగు మంచి పౌష్టికాహారం అందించాలని పాఠశాల ప్రత్యేక అధికారి నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ బోజనం చేశారు. కలెక్టర్ సార్ మాతో ఉండటం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు చెబుతున్నారు.

**పీహెచ్ సీని పరిశీలించిన కలెక్టర్** : ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ గురువారం క్షేత్రస్థాయిలో తణిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనుల్లో అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, ఎంపిడిఓ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏడి అనురాధ, ఎంఈఓ ప్రభాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు ఉన్నారు.

**ఖాళీల వివరాలు :**

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.

పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.

మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్, సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.

వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్, వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

## విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# సాదు కుంటారో.. సంపుకుంటారా

**ఈ అభివృద్ధి ని ఏం చేసుకుంటరో మీ చేతుల్లోనే ఉంది..**

**మీఅందరికి గ్యారెంటి కార్డ్ బీఆర్ఎస్ మాత్రమే**

**రూ2.95 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పువ్వాడ**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

అత్యంత దుర్భరమైన పరిస్థితుల నుండి నేడు ఖమ్మం నగరం అభివృద్ధిలో ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని ఇంతటి అభివృద్ధి సాధించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, నన్ను సాదుకుంటారో.. సంపుకుంటారో మీ చేతుల్లోనే ఉందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో రూ.2.95 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఖమ్మం నగరం 19వ డివిజన్ నందు ఎస్డీఎఫ్ నిధులు రు.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 16వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.70 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎల్ఆర్ఎస్ నిధులు రూ.50 లక్షలు సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 14వ డివిజన్ లో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.85లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకప్పుడు ఖమ్మం నగరం మురికి కూపం లా ఉండేదని, సరైన రోడ్డు వ్యవస్థ, మురుగు వ్యవస్థ, త్రాగునీటి కొరత, అభివృద్ధి ప్రణాళిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన ఘటనలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుండి కేవలం ఖమ్మం అభివృద్ధిపై ఒక ప్రణాళికతో, చిత్తశుద్దితో పని చేసి ఒక రుపుకు తీసుకొచ్చామని అన్నారు. నేడు మనం చూస్తున్న, అనుభవిస్తున్న అభివృద్ధి ఎన్నో రోజుల కఠోర శ్రమ, కోట్ల రూపాయల నిధులు సమీరణ వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. ఖమ్మం నగరం నా ఇల్లు, ప్రజలంతా నా కుటుంబ సభ్యులు కాబట్టే నా ఇంటిని శుభ్రం చేసిన మాదిరిగా చెత్త సేకరణ, మురుగు తొలగింపు, రోడ్లు, డ్రైన్లు, ప్రతి రోజూ ఇంటింటికీ త్రాగునీరు సరఫర ఇలా అనేక పనులు చేపట్టి అభివృద్ధి చేసుకున్నామని వివరించారు. అభివృద్ధి విషయంలో నిబద్ధత తో ఉన్నాం. ఖమ్మం నగరాభివృద్దిలో భాగంగా చెప్పిన అన్ని పనులు చేసినం.. కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి చెప్పనివి కూడా పూర్తి చేసినమని తెలిపారు. ఖమ్మం నగరానికి వచ్చినన్ని నిధులు ఏ మున్సిపల్ కార్పొరేషన్ కి రాలేదు.. అది కేవలం పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ వల్లే సాధ్యమైందన్నారు. ఇంకా కావాల్సిన నిధులు కూడా తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తాం. వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ని గెలిపించాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ నెల 30వ తేదీన ఖమ్మంకు మంత్రి కేటిఆర్ రానున్నారు. రూ.1200కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

### గ్యారెంటి కార్డ్ బీఆర్ఎస్ మాత్రమే

ఖమ్మం ఎవడో గ్యారెంటి కార్డ్ లు ఇస్తాం అంటారు.. దాన్ని నమ్ముకుంటే మనం మళ్ళీ పాత రోజులు చవిచూడాల్సి వస్తుంది.. మన గ్యారెంటి కార్డ్ బీఆర్ఎస్ మాత్రమే అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మనకి ఎవరి గ్యారెంటీ అక్కర్లేదు.. మనకు ఇప్పుడు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ చాలు అని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ఇంతకు రెండింతలు మరింత అభివృద్ధి నగర ప్రజలు చూస్తారని వందల కోట్లు ప్రభుత్వం నుండి తీసుకువచ్చి అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు.

### కొండా లక్ష్మణ్ బాపూజీకి మంత్రి పువ్వాడ ఘన నివాళులు..

మాజీ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. గురువారం ఖమ్మం నగరం లకారం ట్యాంక్ బండ్ పై గల కొండ లక్ష్మణ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడైన బాపూజీ తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడారని గుర్తు చేశారు. బాపూజీ అందించిన నిస్వార్థ సేవలను మంత్రి పువ్వాడ స్మరించుకున్నారు. తొలి, మలిదశ ఉద్యమంలో పోరాడి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తితోనే కేసీఅర్ గారు తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రం ను సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ లు చామకూరి వెంకన్న, మేడారపు వెంకటేశ్వర్లు, కురాకుల వలరాజ్, దండా జ్యోతి రెడ్డి, మున్సిపల్ ఎంఈ కృష్ణలాల్, పబ్లిక్ హెల్త్ ఈ ఈ రంజిత్, నాయకులు ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, దేవబక్తుని కిషోర్ బాబు, కొల్లు పద్మ, బిచ్చాల తిరుమలరావు, పరమెశ్, సంఘం నాయకులు చిలకమర్రి శ్రీనివాస్ బాబు, బెండెం జనార్ధన్, బండారు శ్రీనివాస్, సత్యనారాయణ, పిల్లలమర్రి కొండల రావు, సంపత్, మసురం శివరామకృష్ణ తదితరులు ఉన్నారు.

### అన్నదానం ప్రారంభించిన మంత్రి పువ్వాడ.

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరం 14వ డివిజన్ గొల్లగుడెం రోడ్ శ్రీ సద్గురు సాయి బాబా ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన గణేష్ మండపాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దర్శించుకున్నారు. సాయి బాబా ఆలయంలో బాబా ను దర్శించుకుని ఆశీర్వాదం అందుకున్నారు. అనంతరం ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఖమ్మం నగరం ఎన్ఎస్టీ రోడ్ నందు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేష్ మండపాన్ని మంత్రి పువ్వాడ సందర్శించి స్వామి వారికి దర్శించుకున్నారు. అనంతరం కమిటీ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## మహిళలకు మన దేశంలో సముచిత గౌరవం ఉంది

### బిల్లును బీఆర్ఎస్ స్వాగతిస్తున్నది

### త్వరలో వచ్చే ఎన్నికల నుంచే రిజర్వేషన్లు అమలు చేయాలి:ఎంపీ రవిచంద్ర



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మన భారతీయ సంస్కృతిలో మహిళలకు ప్రత్యేక స్థానం, గౌరవం ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలలో సముచిత ప్రాధాన్యత నిచ్చారని, ఆదిపరాశక్తిగా కొలవడం జరిగిందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును తమ బీఆర్ఎస్ స్వాగతిస్తుందని, దీనిని త్వరలో వచ్చే ఎన్నికల నుంచే అమలు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. చట్టసభల్లో మహిళా, ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన కొద్ది రోజుల్లోనే తమ నాయకులు, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించడాన్ని,ప్రధాని నరేంద్రమోడీకి ఇటీవల లేఖలు కూడా రాయడాన్ని రవిచంద్ర ప్రస్తావించారు. ఈ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం గురించి ఆయన వివరించారు. ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో గురువారం తొలిసారి తెలుగులో ప్రసంగించి దేశ ప్రజల దృష్టిని ఆకర్షించారు. బీఆర్ఎస్ శాసనమండలి సభ్యురాలు కవిత మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళా బిల్లును స్వాగతిస్తూ,తమ ముఖ్యమంత్రి కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వేను ఒకే ఒక్క రోజులో సమర్థవంతంగా పూర్తి చేయడాన్ని ప్రస్తావిస్తూ..ఈ మార్గాన్ని అనుసరిస్తూ వేగవంతంగా సర్వే నిర్వహించి ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గంజాయితో పట్టుబడ్డ పేరెల్లి ప్రవీణ్ కుమార్ అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

(ఖమ్మం క్రైం-విజయంన్యూస్)

గంజాయి అక్రమ రవాణాలో పట్టుబడ్డ పాత నేరస్థుడు పేరల్లి ప్రవీణ్ కుమార్ (38) ను ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ ఎస్వీ హరికృష్ణ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు నగరంలోని ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ముసుగులో దందాలు చేసే కరుడుకట్టిన నేర స్వభావం కలిగిన రౌడీషీటర్ అయిన పేరెల్లి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి గంజాయి విక్రయించేందుకు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండు సమీపంలో వేచి చూస్తున్న క్రమంలో ఖమ్మం వన్ టౌన్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారని ఏసీపీ తెలిపారు. నిందుతుడి నుంచి రూ2,60,000విలువ చేసే 13 కేజీల గంజాయి ని స్వాధీనం చేసుకున్నట్లు పెర్కొన్నారు. ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఓ హత్య కేసుతో పాటు దోపిడీ, దౌర్జన్యలు, హత్యాయత్నం వంటి మూడు కేసుల్లో నేరాలు రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ....సత్ప్రవర్తనతో జైలు నుండి విడుదలై తిరిగి నేర ప్రవృత్తి కొనసాగిస్తున్నాడని తెలిపారు. గతంలో ఇతనిపై ఖమ్మం, నల్గొండ జిల్లాలో 21 కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్న పేరెల్లి ప్రవీణ్ కుమార్ ఏదైనా భూ వివాదం వుంటే తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా అక్రమించడం, బాధితులపై దౌర్జన్యం చేయడం, అడ్డుకున్న వారిని చంపుతానని బెదిరించడం నైజంగా మారిందని తెలిపారు. ఇలాంటి అక్రమ దందాలకు బెదిరింపులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని టౌన్ ఏసీపీ తెలిపారు.

# ఖద్దర్ పాలన..ఖరీదైన రాజకీయాలు..

# ఖతమైన బంధాలు


**నాడు రాజకీయమంటే ఏంటో సమాజానికి తెలియదు.. సామాన్య ప్రజలకు అసలే తెలియదు.. అందుకే ఎన్నికలు, పోటీ చేయడం అంటే సామాన్యులకు తెలిసి ఉండేదే కాదు.. పైసలు లేని, బియ్యం దొరకని కాలంలో పేద ప్రజలు, మధ్య తరగతి సామాన్యులు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాలేదు..నాటు సారకు ఓట్లేసే కాలంలో పనులు లేక,పైసలు లేక..చదువులు లేక సామాన్యులు రాజకీయాలకు దూరమైయ్యారు...**



నేడు రాజకీయమంటే ఏంటో అవగాహణ వచ్చింది.. ప్రభుత్వం..పరిపాలన అంటే ఏంటో సామాన్యుడికి కూడా తెలుసు..చట్టాలు తెలుసు..చట్టాల వెనక ఉన్న లోసుగులు తెలుసు.. అంతకంటే ఎక్కువ ప్రతి మనిషికి పైసలు విలువ తెలుసు.. చేతిలో కాస్తోకూస్తో పైసలు వచ్చినయ్ పర్వాలేదు పోటీ చేయోచ్చని అనుకుంటుండగానే కాలచక్రం సమాజాన్ని మార్చేసింది.. అంతా ఖద్దర్ పాలన..ఖరీదైన రాజకీయాలుగా మారిపోయాయి. సామాన్యులు పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయింది.. పోటీ చేయాలంటే పైసలు ఉండాలి.. కాదు..కాదు.. కోట్లు ఉండాలి..అప్పుడే రాజకీయం చేయడం సాధ్యం.. దేశ,రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు వచ్చాయి.. సామాన్యులకు రాజకీయాలపై అవగాహణ వచ్చింది.. రాజకీయాల వైపు మళ్లే ప్రయత్నం చేస్తున్నారు.. ఫలితంగా గ్రామీణ స్థాయి నుంచి పోటీతత్వం పెరిగిపోయింది.. పైసలు లేని నాటి సమాజంలో పోటీకే దూరంగా ఉన్న పేదవారు.. పైసల నుంచి రూపాయలకు వచ్చినప్పటికి పోటీ చేసే అవకాశం పోయింది..రాజకీయాల్లోకి రావాలంటే, పోటీ చేయాలంటే ఖద్దర్ బట్టా ఉండాలే.. ఖరీదైన రాజకీయాలు చేయాలే... అలా అయితేనే నేటి రాజకీయాల్లో రాణించగలం.

భారత దేశం వెనుదిరిగి చూస్తే జాతీయ ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, రైతు ఉద్యమాలు, జాతి పోరాటాలు.. ఇలా చెప్పుకుంటూ వెళ్తే అనేక ఉద్యమాలు, అనేక పోరాటాలు... ఎందరో ప్రాణాలను అర్పించి దేశసేవకులుగా మిగిలిపోయారు.. ఒక్కో ఉద్యమం నుంచి ఒక్కో పోరాటం నుండి ఎందరో రాజకీయ నాయకులు పుట్టారు.. దేశానికి ప్రధానులు, ముఖ్యమంత్రులైయ్యారు. పూరి గుడిసెలో ఉన్న వ్యక్తి, చదువు రాని వ్యక్తి దేశానికి ప్రధానిగా అయ్యారు. పొట్టపెంజర హుస్సెనయ్య లాంటి కూలీలు కూడా ఎమ్మెల్యేలు అయ్యిన చరిత్ర ఉంది.. మానవుల మధ్య సంబందాలు ఉండేవి.. ప్రజలతో నాయకులు మర్యాదను పాటించేవారు.. ప్రజలు కూడా అంతే మర్యాదగా ఉండేవారు.. ఇదంతా గతం...

ఇప్పుడు రాజకీయాల్లో మార్పులు వచ్చాయి.. డబ్బు లేనిదే రాజకీయం సాగదు. అదే లేకపోతే నాయకుడివి కాలేవు. ఎన్నికలో పోటీ చేయాలి అంటే ముందు పైసలడుగుతున్నరు.. సమాజ సేవా చేస్తాను, పేదలకు అండగా ఉంటాను , ప్రజా సమస్యలపై అసెంబ్లీలో నిలతీస్తాను ,పోరాటాలు చేసి సాధిస్తాను అనే రోజులు పోయాయి.. ఓటు వేయ్యి ఇస్తాను,రెండువేలు ఇస్తాను.. ఫుల్ బాటిల్ ఇస్తాను.. చికిన్ పంచుతాను, మటన్ పంచుతాను, సెల్ ఫోన్లు ఇప్పిస్తాను అంటేనే ఓట్లు పడే పరిస్థితి ఉంది.. ఇప్పుడు రాజకీయాల్లో ఉన్నదంతా కాంట్రాక్టర్లు, కార్పొరేట్ వ్యక్తులు,వ్యాపార వేత్తలు. వీరికి ఉన్నది గల ఒకటే డబ్బు. వీరి రాజకీయ అర్హత డబ్బే. డబ్బుతో ఎదైన చేయొచ్చు.. అనే దానిపైనే నేటి రాజకీయాలు వెలుగుతున్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల సమయంలో అభ్యర్థలను తూకం వేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.. ఎవరు ఎంత డబ్బు ఖర్చు పెట్టగలరు. పార్టీకి ఎంత ఇవ్వగలరు అనే బేరీజు వేసుకుని అభ్యర్థులకు బీ ఫామ్ ఇస్తున్నాయంటే అతిశయోక్తి ఏం కాదు. పైగా చదువుకున్న యువత



రాజకీయాల్లోకి రావాలి, ప్రశ్నించాలి అంటూ రాజకీయ నాయకుల నుండి ఉదరా గొట్టే ప్రసంగాలే తప్ప ఒక్క పార్టీ కూడా సమాజ సేవా చేస్తూ, ప్రజా సమస్యలపై పోరాడే చదువుకున్న సామాన్యుడికి తమ పార్టీ నుండి బీ ఫామ్ ఇవ్వాలంటే మాత్రం మనసు రావడం లేదు. ఇదే ఇప్పుడున్న పార్టీల చిత్తశుద్ధి. ఒక్క పార్టీ కాదు.. రాజకీయ పార్టీలన్ని ఇలాగే ఆలోచిస్తున్నాయి..

అసలు నేటి రాజకీయాలకు సేవకు అర్హత లేకుండా పోయింది.. డబ్బు మాత్రమే అర్హత ప్రజలే తేల్చేస్తున్నారు.. డబ్బు మైకంలో పడి ఎన్నికల సమయంలో రాగానే ఏ నాయకుడు ఏ తాయిలాలిస్తాడు, ఓటుకి ఎంత డబ్బు ఇస్తాడు , దీని గురించే ఆలోచనలో వెలుగుతున్న ప్రజల్లో మార్పు రాకపోతే పరిపాలకుల స్వభావంలో మార్పు రాదు.. తద్వార నేడు కాంట్రాక్టర్లే పాలకులుగా మారిపోతున్నారు.. అసలు ఓటర్లు ఒక్క క్షణం కూడా ఆలోచించడం లేదు.. మనల్ని ఐదేళ్లు పరిపాలించే నాయకుడు నిజాయతీ పరుడు కావాలి, ప్రజలకు మేలు చేసేవారు కావాలి, పిలుస్తే పలికే వాళ్లు కావాలని ఆలోచిస్తున్నారా..? మనం ఓటేస్తున్న వ్యక్తికి ఎంత వరకు మన్నల్ని పాలించే అర్హత ఉందా..? లేదా..? అని ఆలోచిస్తున్నారా..? లేదు.. పైసలు ఎంత ఇస్తే అదే ఓటు.. ఇంతకంటే దురదృష్టం ఏముంటది. కోట్లకు , కోట్లు ఎన్నికలో విజయం కోసం ఖర్చు చేసిన వ్యక్తి( ఎమ్మెల్యే, ఎంపీ) గెలుపొందాకా తను ఖర్చు పెట్టిన డబ్బులను ఎలా సంపాదించాలో ఆలోచిస్తాడు.. ప్రజల గురించి, ప్రజల సమస్యల గురించి ఎందుకు ఆలోచిస్తారు..? దానికోసం ఎన్నో అక్రమాలకు, అవినీతికి తెరలేపుతారు..? ఆ తరువాత అట్లా చేసిండు, ఇట్లా చేసిండని మనమే ప్రచారం చేస్తున్నాం.. కానీ నిజంగా అవినీతికి పాల్పడుతున్నదేవరు చెప్పగలరా...? అన్ని తెలిసి కూడా తన ఇంటి గురించి మాత్రమే సమయం కేటాయించిన ఓటరు ఇంత పెద్ద రాజకీయ చతురంగాన్ని అర్థం చేసుకోగలుగుతాడా..? అంటే కష్టమే.. ఒక వేళ అర్థమైన నాకెందుకని ఓటు అమ్ముకొని మనసు చంపుకొని ఓటు వేస్తున్నాడు. నేడు రాజకీయాలకు యువత రావాలంటే తన అర్హతను చెప్పినా పట్టించుకోవటం లేదు ఓటరు. నేను తెలంగాణ కోసం ఉద్యమం చేసిన, ప్రజా సమస్యలపై యుద్ధం చేసిన అని చెప్పిన ఎన్నికల సమయంలో డబ్బు ఇవ్వకపోతే కనీసం పట్టించుకోని పరిస్థితి కూడా కనిపించడం లేదు.. నిజమైన విద్యావేత్త, ఉద్యమకారుడు పోటీ చేసి డబ్బులు పంచకపోతే చేతకానీ వాడు ఎందుకు పోటీ చేయాలని ప్రజలే తిడుతున్న పరిస్థితి.. ఓటర్లు ఎన్నికలు ఎప్పుడు వస్తాయి , ఓటుకి ఎంత ఇస్తారు.. నాకెంత వస్తాయి ఇదే ఆలోచన తప్ప...డబ్బులు ఇచ్చే నాయకుడు మన నుంచి ఎంత తిరిగి గుంజుతాడనే విషయాలను మాత్రం గమనించలేకపోతున్నాము.. రాజకీయ నాయకుడు.. కాదుకాదు.. కాంట్రాక్టర్ పోటీ చేసి ప్రజలకు పెట్టే ప్రతిపైసాకు పది రూపాయలు వసూళ్లు చేసే పరిస్థితి నేడు కనిపిస్తోంది.. గెలుపు కోసం రాజకీయ నాయకుడు పంచిన ప్రతి రూపాయి మననుండే ఏదో రూపంలో వసూలు చేస్తాడు. అలాగే నాయకుడీ దగ్గరికి వెళ్లి ప్రశ్నించే అర్హత కూడా కోల్పోతాము.

చివరిగా ఒక మాట

ఓటు నిజమైన సేవకుడికి వేసినప్పుడే మీ ఓటుకి విలువ.. మనల్ని పాలించే వారికి నిజాయతీగా డబ్బులు తీసుకోకుండా ఓటు వేసినప్పుడే మీ ఓటుకు విలు.. డబ్బులిచ్చేందుకు వస్తే తిట్టి వెనక్కి తిరిగి పంపించినప్పుడే మీ ఓటుకు అసలైన విలువ.. ఓటర్ మహాశయులారా..? మనం మారుదాం.. సమాజాన్ని మారుద్దాం.. మార్పు అందరితో కాదు.. ఒక్కరితోనే సాధ్యమవుతుంది.. పైసలు లేకుండా ఓటు వేసి తన ఓటు హక్కువిలువను కాపాడు.. ఖద్దరు పాలనకు..ఖరీదైన రాజకీయాలకు ఫుల్ స్టాఫ్ పెడదాం.. సామాన్యుడిని నాయకుడ్ని చేద్దాం..



పెండ్ర అంజయ్య
సీనియర్ జర్నలిస్ట్
9912963565

## కిష్టాపురంలో వికలాంగులకు బస్ పాస్‌లు పంపిణి

(కూసుమంచి-విజయంన్యూస్)



టియస్ఆర్ టిసి ఖమ్మం డిపో మేనేజర్ బి శ్రీనివాస్ కిష్టాపురం గ్రామ సర్పంచ్ పందిరి పద్మ, సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కిష్టాపురం గ్రామ పంచాయితీ ఆఫీస్ నందు గ్రామములోని వికలాంగులందరికి 50% రాయితీ తో కూడిన బస్సు పాసులను పంపిణిచేశారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు ఆర్టీసీ పై 50శాతం రిజర్వేషన్ కల్పిస్తుందని, ఇంతక మునుపు ఆర్టీసీ డీపో వద్దకు వెళ్లి పాస్‌లు తీసుకునే వారని, కానీ ఇప్పుడు తమ ఊరికి వచ్చి పాస్ లను పంపిణి చేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ వ్యవస్థ ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకరాడం జరుగుతుందన్నారు. ప్రజలందరు ఆర్టీసీని మరింతగా సేరదీయాలని, ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమములో పందిరి సత్యనారాయణ రెడ్డి, ముదిరెడ్డి కేశవరెడ్డి, సుంకర బుచ్చిరాములు, దివ్యానుగులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ డీలర్ల సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి

**ఖమ్మం, సెప్టెంబర్, 21(విజయం న్యూస్):**

తెలుగు రాష్ట్రాలలోని ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ డిస్ట్రిబ్యూటర్లు తమ సమస్యల పరిష్కారం కోరుతూ.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో గురువారం పార్లమెంట్ ఆవరణలో కేంద్ర పెట్రోలియం మరియు సహజ వనరుల శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరిని కలిసారు. గడిచిన నాలుగేళ్లుగా ఎల్పీజీ డీలర్లకు డొమెస్టిక్ సిలిండర్ సరఫరా పై ఇచ్చే కమీషన్ పెంచడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ వంట గ్యాస్ సిలిండర్ ధరలు ఒక్కసారిగా రూ. 200 లు తగ్గించడం తో.. అంతకుముందే వేలాది సిలిండర్లు స్టాక్ పెట్టుకున్న డీలర్లు నష్టపోయారని.. వారికి తగ్గిన ధర ప్రకారం రీ ఎంబర్స్ చేయాలని కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి పూరి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎల్పీజీ డీలర్ల సంఘం తెలంగాణ అద్యక్షుడు కె. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు సుమన శేఖర్, మాజీ అద్యక్షుడు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ పథకాలు దేశానికే దిక్సూచి:ఎమ్మెల్యే సండ్ర

## కర్నవల్లి,బస్వాపురం గ్రామాల్లో 8 కోట్ల పనులకు శంకుస్థాపన

## ఎమ్మెల్యేకు కోలాటంతో ఘన స్వాగతం పలికిన మహిళలు

**తల్లాడ సెప్టెంబర్ 21 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో గురువారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య 3.10 కోట్ల పనులకు సర్పంచ్ అయిలూరి లక్ష్మితో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.బస్వాపురం గ్రామంలో బస్వాపురం పెద్దకోరుకోండి తారు రోడ్డు నిర్మాణం కొరకు 4.90 కోట్ల తో శంకుస్థాపన కార్యక్రమంకు సర్పంచ్ లక్ష్మినారాయణతో కలిసి ప్రారంబి%శీ%చారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాక ముందు 60 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పరిపాలించినప్పుడు ఈ 6 పథకాలు అప్పుడు గుర్తు రాలేదా? వాళ్లు అధికారం లో ఉన్న చోట పింఛన్ పెంపు కానీ,రైతు బీమా, రైతు బంధు, ఉచిత కరెంట్,ఏవి కూడ ఇవ్వకుండా తెలంగాణలో మాత్రం వచ్చి మేము అది చేస్తాం ఇది చేస్తాం అని అంటున్నారు. అలాంటి వాళ్ళ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో చెయ్యని పథకాలను



చేసి,తెలంగాణ లో పేదలకు అండగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నారని, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను ఇచ్చిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి కెసిఆర్ ని సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులే మళ్లీ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ని గెలిపిస్తారని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పీటీసీ దిరిసాల ప్రమీల,బి.ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, ఎమ్మార్వో రవి కుమార్,ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, ఎస్సై సురేష్, అశోక్,జోనల్ చైర్మన్స్ దిరిశాల దాసు రావు, శీలం కోటారెడ్డి, బద్దం కోటిరెడ్డి, సర్పంచ్లు అయిలురి లక్ష్మి, సూరంపల్లి లక్ష్మీనారాయణ, జొన్నలగడ్డ కిరణ్ బాబు, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి, ఆధురి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు జివిఆర్, వార్డు మెంబర్ తేళ్లూరి రఘు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు ఎంపీటీసీ దంపుతులు విగ్రహాల ప్రధానం



## యాభై వేలు విలువ చేసే నాలుగు గణేష్ విగ్రహాల వితరణ

**తల్లాడ సెప్టెంబర్ 21 (విజయం న్యూస్)**

తల్లాడ పట్టణానికి చెందిన ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి,బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చల్లా నాగులు దంపతులు వినాయక చవితి పురస్కరించుకొని పట్టణ పరిధిలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలకు 50 వేలు విలువచేసే గణేష్ విగ్రహాలను 4 మండపాలకు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఎన్టీఆర్ నగర్, గాంధీ నగర్ తండా, తల్లాడ ఎస్సీ కాలనీ, తల్లాడలో ఉన్న నాలుగు మండ పాలకు వినాయక విగ్రహాలు అందించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఉత్సాహంగా జరుపుకునే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ప్రాముఖ్యత తెలిసి విగ్రహాలు అందించినట్లు తెలిపారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎంపీటీసీ దంపతులపై ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు మరింత సేవ చేయాలని పూజలు చేస్తున్నారు. అంతేకాకుండా అన్ని మతాల పండగలకు తమ వద్దకు వచ్చి సాయం కోరిన వారికి చేతనైన సాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎంపీటీసీ దంపతులు వితరణ చేసిన గణేష్ విగ్రహ మండపాల వద్ద గత మూడు రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు కురిసి రైతులు వేసిన పంటలు సమృద్ధిగా పండి ప్రజల సంతోషంగా ఉండాలని పూజలు చేస్తున్నట్లు తెలిపారు. తమకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరిస్తూ చేతనైన సాయం చేస్తున్న ఎంపీటీసీ దంపతులకు భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని ఆయా ప్రాంత ప్రజలు అంటున్నారు.



# మిరపకు జెమిని వైరస్- ఆందోళనలో రైతులు

**ఏన్కూరు, సెప్టెంబర్ 21(విజయం న్యూస్):**

మిరపకు జెమినీ వైరస్ సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వేడి వాతావరణం వల్ల మిరపకు జెమినీ వైరస్ సోకినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 10 వేల ఎకరాల్లో మిరప సాగు చేశారు. ఎకరానికి ఇప్పటివరకు 50 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారు. గత 20 రోజుల నుంచి ఎండలు విపరీతంగా ఉండడంతో మిరప మొక్కలకు ఈ వైరస్ సోకింది. బురదరాఘవరపురం, నాచారం, తిమ్మారావుపేట, టిఎల్ పేట తదితర గ్రామాల్లో ఈ వైరస్ ఎక్కువగా సోకినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ వైరస్ వల్ల మొక్కలు ముడుచుకుపోవడం, గిడస బారిపోవడం, పూత, కాత లేకుండా పోతుందని తెలిపారు. వైరస్ సోకిన మొక్కలను తొలగిస్తున్నారు. వాటి స్థానంలో మళ్లీ మొక్కలు నాటుతున్నారు. వైరస్ సోకిన మిరప తోటలను వ్యవసాయ అధికారులు పరిశీలించి నివారణ చర్యలను సూచిస్తున్నారు. పసుపు రంగులో ఉన్న జిగురు అట్టాలను ఎకరానికి 20 పెట్టడం వల్ల తెల్ల దోమ ఉధృతి తగ్గిపోతుందని అధికారులు తెలిపారు. వేప నూనె వాడటం ద్వారా నివారించవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని ఏవో నరసింహారావు కోరారు.

# అలర్ట్ మెసేజ్‌తో వినియోగదారుల్లో కలవరం

**ఏన్కూరు, సెప్టెంబర్ 21 (విజయం న్యూస్):**

మొబైల్ వినియోగదారులకు తమ ఫోన్లలో గురువారం మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా అలర్ట్ మెసేజ్లు పెద్ద శబ్దంతో రావడంతో వినియోగదారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎమర్జెన్సీ అలర్ట్ మెసేజ్ అలారం సౌండ్ తో రావడంతో అసలేం జరుగుతుందో తెలియక మొబైల్ వినియోగదారులు ఆందోళనకు గురయ్యారు. ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టం టెస్టింగ్ లో భాగంగా మెసేజ్ పంపించినట్లు, ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని కేంద్రం ప్రకటించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రకృతి విపత్తులు సంభవించే సమయాల్లో దేశ ప్రజలందరినీ ఒకేసారి అప్రమత్తం చేసేలా ఈ అలర్ట్ మెసేజ్‌ను పంపించే ప్రయత్నమేనని తేలిపోవడంతో వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

## పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడం జరిగింది

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం సెప్టెంబరు,21(విజయంన్యూస్):**

విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. గురువారం మధిర మండలం కమ్మంపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో "మన ఊరు, మనబడి" కార్యక్రమంలో రూ.98 లక్షల 32 వేలతో ఆధునీకరించిన పాఠశాలను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి జిల్లా కలెక్టర్ పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలలో చాక్‌బోర్డులు, డ్యూయల్ డెస్కులు, వాల్‌పెయింటింగ్, టాయిలెట్స్, త్రాగునీరు, కిచెన్ షెడ్, అదనపు తరగతి గదులు, కంపౌండ్ వాల్ వంటి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, మంచి వాతావరణంలో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి కలుగుతుందని, మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు సరళమైన పద్ధతిలో విద్యార్థుల బోధన జరగాలని, వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసి మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు.



పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్ చైర్మన్, వితనాభివృద్ధి సంస్థ చైర్మన్ మొక్కలు నాటారు. అనంతరం మధిర డంపింగ్ యార్డును కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర శర్మ, తహాశీల్దారు వెంకటేశ్వర్లు, ఎం.పి.డి.ఓ, శీలర్ సాహెబ్, ఎం ఇ.ఓ ప్రభాకర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం నా సీటు త్యాగం చేస్తా



(మొదటిపేజీ తరువాయి..)

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో ట్రాన్స్ సీఎస్ఆర్, ఎజీఎన్ఆర్ఈజీఎస్, సీడీపీ, సుడా నిధులు రూ.4.40 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఆయా గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్స్ ను ప్రారంభించారు. సుడా నిధులు రూ.2.50 కోట్లతో హర్య తండా, బద్య తండా, పుతాని తండా, సూర్య తండా, వాంకుడోతు తండా, రాంక్య తండా గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో నూతనంగా ఎర్పాటు చేసిన హై-మాస్ట్ లైట్స్ ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో రూ.2.40 కోట్లతో సీసీ రోడ్లు, సీసీ కల్వర్ట్ లు, సైడ్ డ్రెయిన్లు తదితర పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. తండా లను పంచాయతీ లుగా చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీ గ్రామాన్ని మీరే పాలించుకునే అవకాశం ను కల్పించింది అన్నారు. ఒకప్పుడు మండలం కు ఒక కోటి రూపాయలు రావడం గగనం. కానీ నేడు మండలంలో ప్రతీ గ్రామానికి కోటి రూపాయలకు పైగా ఇప్పటికే ఇచ్చి అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ



ప్రభుత్వందన్నారు. మళ్లీ మన ప్రభుత్వం ను గెలిపించుకోవాలని తద్వారా ఇలాంటి అభివృద్ధి కోసం మరిన్ని కోట్లు తీసుకువస్తానని పేర్కొన్నారు. మండలంలో 12 కొత్త బీటీ రోడ్లు మంజూరు చేసామని, ఆగస్ట్ లో రూ.13 కోట్లు, మొన్న రూ.12 కోట్లు మూడు నెలల కాలంలోనే రూ.25 కోట్లతో 12 కొత్త బీటీ రోడ్లు సాధించుకున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లోని డొంక రోడ్లను విస్తరించి మట్టి రోడ్లు, కచ్చా రోడ్లు అన్ని సీసీ లు గా మార్చిన అని అన్నారు. తండాలుగా ఉన్న వాటిని గ్రామ పంచాయతీలుగా మార్చుకున్నాం.. మారిన గ్రామాల్లో అన్ని రోడ్లు సీసీ లుగా మార్చిన. నేడు గ్రామాల్లో మట్టి రోడ్లు లేకుండా చేసినం.. వెతికి వెతికి రోడ్లు అన్ని సిసిలుగా చేసిన గ్రామాల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చినం అని అన్నారు. ఇప్పటి వరకు రఘునాథపాలెం మండలంకు రూ.250 కోట్లు తీసుకొచ్చి ఖర్చు చేసిన విషయం గుర్తు చేశారు. ఒకప్పుడు గ్రామాల్లో రైతుల మోటార్ లు కాలిపోయిన ఘటనలు గుర్తు చేశారు. కాలిపోయిన మోటార్ లను బాగు చేసుకోవడానికి వారం నుండి పది రోజుల సమయం పట్టేది.. ఈ లోగా పంటలు ఎండిపోయి రైతులు గోస పడ్డారని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంట్ పోతుందా... పైగా 24 గంటలు రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా.. నాలుగు గంటల విద్యుత్ సరిపోతుంది అన్న కాంగ్రెస్ కావాలా అని అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన ఏ ఒక్క పథకం కూడా ఆగలేదని, రైతు బంధు, ఆసరా పెన్షన్, ఆగిందా ఎప్పుడైనా అని ప్రశ్నించారు.. కోవిడ్ సమయంలో ఎమ్మెల్యే ల జీతాలు ఆపారు కానీ పేదల పెన్షన్ ఆగకుండా ప్రతి నెల ప్రభుత్వ జీతం మాదిరిగా ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందే అన్నారు.



## మహిళలకు నా సీటు ఇచ్చేస్తా: మంత్రి

మహిళ బిల్లు వచ్చింది.. మహిళల కోసం అవసరమైతే నా సీటు కూడా త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని, మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో ప్రభుత్వం ఎప్పుడూ వెనుకడుగు వేయదని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంచలన కామెంట్స్ చేశారు. వచ్చే సారి నుండి మహిళలకు ఖమ్మం స్థానం రిజర్వ్ అయితే, నా ఇంట్లో నుండి ఎవరు పోటీలో ఉండరని స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేసిన మహిళలు మాత్రమే పోటీలో ఉంటారన్నారు. కొందరు దండాలు పెట్టుకుంటు వస్తారు.. దండం పెట్టి కనిపించారు.. వాళ్ళకు దూరం గా ఉండాలని సూచించారు. ఎవడికి కావాలి మీ గ్యారెంటీ కార్డు.. ఇన్నాళ్లు ఏమైంది మీ గ్యారెంటీ. మీకే లేదు గ్యారెంటీ .. ఇంకా ప్రజలకు ఎం గ్యారెంటీ ఇస్తారు వీళ్లు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జడ్పీటీసీ ప్రియాంక, ఎంపీపీ గౌరీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అఫ్జల్, సర్పంచ్ లు కాంతి, అమలి, సుగుణ, మెంటెం రామారావు, ప్రదీప్, బాలాజీ, నాయకులు మందడపు నర్సింహా రావు, సుధాకర్, లక్ష్మణ నాయక్, కొంటేముక్కల వెంకటేశ్వర్లు ఉన్నారు.

# ఖమ్మం నగరాన్ని మోడల్ నగరంగా తీర్చిదిద్దాం

(మొదటిపేజీ తరువాయి..)



పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు మన ఖమ్మం నగరం రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని ఇంతటి అభివృద్ధి సాధించిన రాష్ట్ర ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఖమ్మం నగరం 19వ డివిజన్ నందు ఎస్డిఎఫ్ నిధులు రు.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 16వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.1.20 లక్షలతో, 14వ డివిజన్లో రూ.85 లక్షలు, నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఒకప్పుడు ఖమ్మం నగరం మురికి కూపంలా ఉండేదని, సరైన రోడ్డు వ్యవస్థ, మురుగు వ్యవస్థ, త్రాగునీటి కొరత, అభివృద్ధి ప్రణాళిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, వాటన్నింటిని గమనించి శాసనసభ్యులుగా గెలిచిన నాటి నుండి కేవలం ఖమ్మం అభివృద్ధిపై ఒక ప్రణాళికతో, చిత్తశుద్ధితో పని చేసి ఒక రూపుకు తీసుకురావడం జరిగిందని అన్నారు. నేడు మనం చూస్తున్న, అనుభవిస్తున్న అభివృద్ధి ఎన్నో రోజుల కఠోర శ్రమ, కోట్ల రూపాయల నిధులు సమీరణ వల్లే సాధ్యమైందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం నగరం నా ఇల్లు, ప్రజలంతా నా కుటుంబ సభ్యులు కాబట్టే నా ఇంటిని శుభ్రం చేసిన మాదిరిగా చెత్త సేకరణ, మురుగు తొలగింపు, రోడ్లు, డ్రైన్లు, ప్రతి రోజూ ఇంటింటికీ త్రాగునీరు సరఫర ఇలా అనేక పనులు చేపట్టి అభివృద్ధి చేసుకున్నామని వివరించారు. అభివృద్ధి విషయంలో నిబద్ధతతో ఉన్నాం. ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా చెప్పిన అన్ని పనులు చేయడం జరిగిందిని, కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రజల అవసరాలకనుగుణంగా పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఖమ్మం నగరానికి వచ్చినన్ని నిధులు ఏ మున్సిపల్ కార్పొరేషన్కి రాలేదు. అది కేవలం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ వల్లే సాధ్యమైందని. ఇంకా కావాల్సిన నిధులు కూడా తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చ్కెర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి చ్కెర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ లు చామకూరి వెంకన్న, మేడారపు వెంకటేశ్వర్లు, కురాకుల వలరాజ్, దండా జ్యోతి రెడ్డి, మున్సిపల్ ఎంఈ కృష్ణలాల్, డి.ఇ.ధరణి కుమార్, సతీష్, పబ్లిక్ హెల్త్ ఈ ఈ రంజిత్, నాయకులు ఆర్.జె.సి కృష్ణ, పగడాల నాగరాజు, దేవబక్తుని కిషోర్ బాబు, కొల్లు పద్మ, బిచ్చాల తిరుమలరావు, పరమేశ్ తదితరులు ఉన్నారు.



# పాలేరుకు పొంగులేటి..!

(మొదటిపేజీ తరువాయి..)

**ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మం నియోజకవర్గానికి సిఫ్ట్ చేసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ అదిష్టానం.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పాలేరుకు పంపించేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.. కానీ పొంగులేటి మాత్రం ఖమ్మం, పాలేరు కంటే కొత్తగూడెం నియోజకవర్గమైతే సెఫ్ అని, ఇక్కడ పోటీ చేసి రాష్ట్రం మొత్తం ప్రచారం కోసం తిరిగిన ఎలాంటి ఇబ్బంది లేదని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు కా..? కొత్తగూడెంకా..? అనే విషయంపై 'విజయం' తెలుగుదినపత్రిక అందించే రాజకీయ విశ్లేషణాత్మక కథనం మీ కోసం..**

(కూసుమంచి-విజయంన్యూస్)

కాంగ్రెస్ కంచుకోట పాలేరు నియోజకవర్గం.. ఆ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు టిక్కెట్ తెచ్చుకుంటే చాలు.. కచ్చితంగా విజయం ఖాయమే.. అలాంటి పాలేరు నియోజకవర్గాన్ని ఎవరైనా వదులుకుంటారా..? అందుకనే ఆ నియోజకవర్గంపై అందరి కండ్లు పడ్డాయి.. చోటా నాయకత్వం నుంచి బడా నాయకత్వం వరకు పాలేరు నుంచి పోటీ చేయాలనే లక్ష్యం పెట్టుకున్నారు.. అంతే కాదు.. పార్టీలు మారే వారు కూడా పాలేరు నియోజకవర్గంపై గురిపెడుతున్నారు..? అక్కడ హస్తం గుర్తుపై పోటీ చేస్తే అసెంబ్లీకి పోవుడు ఖాయం అనుకుంటూ నేతలు.. పాలేరు టిక్కెట్ కావాలని ఆశపడుతున్నారు.. అందుకే కాంగ్రెస్ పార్టీని కష్టాల్లో కాపాడిన వారితో పాటు పదవులు రాక పార్టీలు మారుతున్న పక్క పార్టీ నాయకులు సైతం పాలేరు నియోజకవర్గం టిక్కెట్ ను ఆశించి పార్టీలు మారుతున్నారు.. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో అదే జరుగుతుంది..

జనరల్ స్థానమైన పాలేరు నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు మొత్తం 12 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మాజీ మంత్రి సోదరుడు కుమారుడు, యువజన నాయకుడు రాంరెడ్డి చరణ్ రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, మహిళా రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాదవిరెడ్డి, జడ్పీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, తిరుమలాయపాలెం జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్,పీసీసీ కార్యదర్శి, బీసీ నాయకులు ఎడ్ల శ్రీరామ్ యాదవ్, నాయకులు బైరి హరినాథ్ రెడ్డి, తల్లంపాడు సర్పంచ్ శివశంకర్ రెడ్డి, నాయుడు సత్యనారాయణ, సభావత్ రాములు దరఖాస్తు చేయగా, ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆయన వర్గీయులు డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి దరఖాస్తులు చేశారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటూ పదేళ్ల పాటు టిక్కెట్ ఆశించి భంగపడుతూ, అయినప్పటికి పార్టీ కార్యకర్తలను కాపాడిన రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, మద్దిశ్రీనివాస్ రెడ్డి, మాదవిరెడ్డిలు పార్టీని నమ్ముకుని ఉన్నారు. వారిలో ఎవరికో ఒకరికి పాలేరు టిక్కెట్ వస్తుందని వారు ఆశించారు. కానీ ప్యారషూట్ లా పార్టీలు మారుతున్న నేతలకు అవకాశాలు దక్కుతుండటం గమనర్హం.. ఇప్పుడే కాదు.. 2009 నుంచి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ నుంచి రాయల నాగేశ్వరరావు,ఎడ్ల శ్రీరామ్ యాదవ్, రామసహాయం నరేష్ రెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి పాలేరు టిక్కెట్ కోసం పోటీ పడ్డారు. పడుతూనే ఉన్నారు. ఆ ముగ్గురు పార్టీ కార్యకర్తలను నమ్ముకుని పనిచేశారు.. కానీ 2009, 14లో రాంరెడ్డి వెంకట్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చారు. 2018లో ఎన్నికలకు 17రోజుల ముందు కందాళ ఉపేందర్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చారు. 17 రోజుల్లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఓడించి ఎమ్మెల్యే అయ్యారు. ఇది కార్యకర్తల ఘనత.. అయితే ప్రస్తుతం రాబోయే ఎన్నికల్లో రాయల నాగేశ్వరరావు, మద్ది శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల శ్రీరామ్ యాదవ్, బెల్లం శ్రీనివాస్, లతో పాటు పార్టీ మారిన నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మువ్వా విజయ్ బాబు, మద్దినేని బేబి స్వర్ణ కుమారి పోటీ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

## కొత్తగూడెంపై కన్నేసిన పొంగులేటి..?

**ఖమ్మం, పాలేరు, కొత్తగూడెం నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం నుంచి పోటీ చేయాలని భావించారు. ఎందుకంటే ఎన్నికల కమిటీ కో చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న పొంగులేటి రాష్ట్రం మొత్తం ప్రచారం కోసం తిరగాల్సి ఉంటుంది. అందుకే కాంగ్రెస్ కు కంచుకోట కావడం, స్థానిక ఎమ్మెల్యే వనమాపై తీవ్ర వ్యతిరేకత ఉండటం, పొంగులేటికి మాస్ ఫాలోయింగ్ ఎక్కువగా ఉండటంతో కొత్తగూడెంలో పోటీ చేస్తే భారీ మెజారిటీతో విజయం సాధించోచ్చు అనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పొంగులేటి కి సర్వేలో మాత్రం పాలేరులో పోటీ చేస్తేనే భాగుంటుందని తెలినట్లు సమాచారం. అయితే ఆయన కాకుండా ఎవరు పోటీ చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డికి పోటీ ఇవ్వలేరని, తుమ్మల నాగేశ్వరరావు అయితే ఓడిపోయే అవకాశాలు ఉన్నాయని, రాయల నాగేశ్వరరావు అయితే టఫ్ ఇచ్చే అవకాశం ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు సర్వేలో తెలినట్లు విశ్వసనీయ సమాచారం. రాయల నాగేశ్వరరావు పార్టీ కోసం ఎప్పటి నుంచో పనిచేస్తున్నందునా కొంత పార్టీ కార్యకర్తలో సానుభూతి వస్తుందని, ప్రజల్లో మంచి మనిషి అనే భావన ఉంటుందని ప్రజలు అంచనా వేస్తున్నట్లు సమాచారం. అంతే కాకుండా తుమ్మల నాగేశ్వరరావుకు అహం ఎక్కువ ఉంటుందని, సామాన్యులు తుమ్మల వద్దకు వెళ్లలేరని, అభివద్ధి మాత్రం ఏనలేని అభివద్ధి జరుగుతుందని ప్రజలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. గడిచిన 5ఏళ్ల కాలంలో పాలేరు అభివద్ధిలో వెనకబడిపోయిందని, తుమ్మల వస్తే భాగుంటుంది కానీ, ఆయన సామాన్యులను దరికి రానీవ్వరు అనే ఆలోచన ఉన్నట్లు ప్రజలు భావిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ప్రత్యర్థి బాగా జనంలోకి వెళ్లడం, రూ.10వేలతో పాటు ప్రజలతో మమైకమై, సామాన్యులను సైత అప్యాయత పలకరించే స్వభావం కల్గిన కందాళపై పోటీ చేసే వారు కచ్చితంగా మాస్ లీడర్ అయ్యి ఉండాలని ప్రజలు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం.**



## పాలేరు టిక్కెట్.. పొంగులేటికేనా..?

పాలేరు నియోజకవర్గంలో మొత్తం 12 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకోగా, అసలు దరఖాస్తు చేసుకోకుండా ఉన్నఫలంగా తెరపైకి వచ్చిన నేత తుమ్మల నాగేశ్వరరావు. ఆయన పార్టీలో చేరడంతో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి.. బీఆర్ఎస్ పార్టీ నుంచి పాలేరు టిక్కెట్ ఆశించి భంగపడిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తన బల నిరూపణ చేసి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. జిల్లాకు చేరిన మొదటి రోజున జరిగిన మీడియా సమావేశంలో కచ్చితంగా పాలేరు నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు సోనియాగాంధీ, ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో పాలేరు నియోజకవర్గ టిక్కెట్ తనకే కేటాయించాలని కోరారు. అయితే కాంగ్రెస్ సర్వేలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎక్కువ ఓటింగ్ వస్తుండటంతో తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మం పంపించి,పొంగులేటిని పాలేరులో పోటీ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా చేయించిన సర్వేలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గెలుపు అవకాశాలు పాలేరులో ఎక్కువగా ఉన్నట్లు తెలిందనే ప్రచారం జరుగుతోంది. పాలేరు నియోజకవర్గంలో 68శాతం గెలుపు అవకాశాలున్నట్లు సర్వేలో రాగా, కొత్తగూడెంలో 59శాతం, ఖమ్మంలో48శాతం గెలుపు అవకాశాలు ఉన్నట్లు ప్రజలు ఓటింగ్ వేసినట్లుగా రిపోర్ట్ వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవలే కొందరు ప్రైవేట్ సర్వేలో కూడా పొంగులేటికి పాలేరు నుంచి ఎక్కువ శాతం ప్రజలు పోటీ చేయాలని కోరుకుంటున్నట్లు రిపోర్ట్ వచ్చినట్లు సమాచారం. దీంతో కాంగ్రెస్ అధిష్టానం పొంగులేటిని పాలేరులో పోటీ చేయించే ప్రయత్నంలో ఉన్నట్లుగా తెలుస్తోంది..

## పాలేరులో పర్యటిస్తున్న పొంగులేటి

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో పోటీ చేయాల్సి వస్తుందని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ విషయం ముమ్మరంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో ప్రచారం షురు చేశారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో పర్యటించిన ఆయన అతి కొద్ది రోజుల్లోనే ప్రచారం ముమ్మరం చేసే అవకాశాలు ఉన్నాయి.. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో క్యాంప్ కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటిని ఓపెన్ చేసే అవకాశాలున్నాయి. మొత్తంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తారా..? కొత్తగూడెం ఎంచుకుంటారా..? వేచిచూడాల్సిందే మరీ..?